విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 9 సెప్టెంబరు, 2024 8 పేజీలు

వినాయక మండపాలను పరిశీలించిన ఎస్పీ

నేటి నిమజ్జనానికి పక్కా ప్రణాళికలు

విశాలాంధ్ర – వి.కోట: మండల కేంద్రంలో గత సోమవారం జరిగిన మత ఘర్షణలు సంఘటన దృష్ట్యా నేడు జరగాల్సిన వినాయక నిమజ్జనాల పై జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ప్రత్యేక దృష్టి పెట్టారు. అంతేకాక నిమజ్జనం కార్యక్రమంలో ఆయన సైతం పాల్గొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం ఆయన మండల కేంద్రంలోని పలు వినాయక మండపాలు సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. అనంతరం విగ్రహాల ఊరేగింపు వెళ్లే మార్గం నిమజ్జనం చేసే ప్రాంతాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలమనేరు డిఎస్పి ప్రభాకర్ రెడ్డి, స్థానిక అర్బన్ సిఐ సోమ శేఖర్ రెడ్డి, తహశీల్దార్ పార్వతమ్మ, ఎంపీడీవో మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ గరికపాటి రాజారావు ఆశయాలను కొనసాగిద్దాం

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర-తిరుపతి : కళ కళకోసం కాదు కళ ప్రజల కోసమని నమ్మి సమాజ హితం కోరుతూ ప్రజా చైతన్యం వైపు అడుగులేసి ఎందరో కళాకారులను సినిమా రంగానికి అందించిన ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు డాక్టర్ గరికపాటి రాజారావు ఆశయాలను కొనసాగిద్దామని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య తెలిపారు. ఆదివారం తిరుపతి బైరాగి పట్టెడ లోని సిపిఐ కార్యాలయంలో డాక్టర్ గరికపాటి రాజారావు 61వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గరికపాటి రాజారావు తన జీవితం మొత్తం సమాజ మార్పు కోసం తన ఆలోచనలను రచనలను చేశారని గరికపాటి రాజారావు డాక్టర్ గా వృత్తి లో పేదలకు ఉచిత వైద్యం తో పాటు ఉచితంగా మందులు కూడా సరఫరా చేసే వారిని తెలిపారు. సమాజ వైద్యుడిగా మారి సమాజంలో ఉన్న రుగ్మతలను మూఢనమ్మకాలను రూపుమాపాలంటే కళ అనే ఆయుధంతో ప్రజల్ని చైతన్యవంతం చేయొచ్చని నమ్మి అనేకమంది కళాకారులను తయారు చేయడం నాటక రంగా ఏర్పాటు చేయడం ఆ నాటక రంగంలో నటుడుగా దర్శకుడుగా ఎన్నో నాటకాలను ప్రదర్శించారని తెలిపారు. అత్యంత ప్రచార సాధనంగా ఉన్న సినిమా రంగాన్ని ఎంచుకొని పుట్టినిల్లు సినిమాతో అనేక మంది కళాకారులకు ఆయన సినిమా రంగానికి పరిచయం చేశారని అందులో ప్రముఖులుగా ఉన్నటువంటి జమున ,అల్లూరి రామలింగయ్య ను సినీ రంగానికి పరిచయం చేశారని చెప్పారు. రాష్ట్రం లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సంఘం ఏర్పాటు చేసి నాటక రంగానికి పెద్ద పీట వేశారని సంగీత దర్శకులు గా మోహన్ దాస్, టి. చలపతి రావు, బుర్ర కథ ప్రముఖులు నాజర్ లాంటి కళాకారులను వెలుగు లోకి తెచ్చారని అన్నారు. డాక్టర్ గరికపాటి రాజారావు ఆశయాలను ఆచరణలో పెట్టి కొనసాగించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి కె రాధాకృష్ణ , నగర కార్యదర్శి ఎన్ డి రవి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జె నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు కే పద్మనాభరెడ్డి వి ఉదయ్ కుమార్ డోలక్ సుబ్బు బి నాగభూషణం చిన్నంకాయ అభ్యుదయ వేదిక అధ్యక్షులు గురవయ్య గోవిందస్వామి కైవై రాజా ఎన్ శివ ఎన్ శ్రీరాములు అల్లా బక్షు సౌఖ్య పవన్ పాల్గొన్నారు.

ఘనంగా కాణిపాకం ధ్వజారోహణ వేడుకలు

ప్రారంభమైన కాణిపాకం బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర –చిత్తూరు: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ధ్వజారోహణ కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. ఏటా సాంప్రదాయబద్ధంగా ఈ ఉత్సవాలకు వినాయక చవితి పర్వదినాన నాంది పలకడం ఆనవాయితీ. తదుపరి మరుసటి రోజు ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం ఆలయం లోని మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ సాంప్రదాయ ప్రకారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. 21 రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ, ఈ ఉత్సవాల్లో ఎలాంటి విఘాతం కలగకూడదని ఆలయ వేద పండితులు ఈ ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో కాణిపాకం బ్రహ్మోత్సవాల ప్రారంభానికి నాంది పడింది. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఆలయంలో స్వామి వారి మూలవిరాట్కు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి, అంతరం సిద్ధి బుద్ధి సమేతుడైన శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని రోజుకు ఒక వాహనంలో కాణిపాకం మాడా వీధుల్లో ఊరేగిస్తారు. ఈ వేడుకల్లో ఆలయ ఈవో గురు ప్రసాద్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే... పొంచిఉన్న ప్రమాదం

రాత్రివేళల్లో వాహనచోదకులకు తప్పని తిప్పలు

విశాలాంధ్ర –దొరవారిసత్రం: మండల పరిధిలోని బురదమడుగు, వేటగిరిపాలెం, మొదుగులపాళ్లెం తదితర గ్రామాల్లో వేసిన బీట్ రోడ్లు గత సంవత్సరం వచ్చిన మిచాంగ్ తుఫాన్కు తీవ్రంగా రోడ్లు దెబ్బతిన్నాయి.గత ఏడాది నుండి ఈ రోడ్లను మర్మతులు చేయకపోవడంతో ప్రమాదం పోంచి ఉంది. సుమారు 6కిలో మీటర్లు వరకు ఉన్న ఈ బీట్ రోడ్లు అక్కడ అక్కడ పెచ్చులు,పెచ్చులుగా దెబ్బతిని మరమతులకు గురైంది.ఈ రోడ్లపై వాహన చోదకలు నిరంతరం ప్రయాణం చేస్తునే ఉన్నారు. అయితే ఆదమరిస్తే ఈ గుంటలో పడి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకుంటుందో అని వాహన చోదకులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. దీనికి తోడు ఈ గ్రామాలోకి మోటార్సైకిల్, ఆటోలు తప్ప మిగితా ఏ వాహనం కూడా రాకపోకలు సాగించడం కష్టంగా ఉంది. దీనికి తోడు మంలా వర్షాలు పడుతున్నాయి ఉన్న ఈ రోడ్లు కూడా ఎక్కడ పూర్తిగా దెబ్బతింటాయో అన్ని ప్రజలను ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఈ రోడ్లుకు మర్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

వినాయక సాగర్‌లో పటిష్ట భద్రతకు చర్యలు:ఎస్పీ

ఎలాంటి ఘటనకు తావులేకుండా గట్టి చర్యలు- వినాయక సాగర్ నిమజ్జన ఘాట్ ను పరిశీలించిన ఎస్పీ సాగర్ ఘాట్ పైన ఎలాంటి భారి వాహనాలకు అనుమతి లేదు -గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు, భద్రతపై సమీక్ష.

విశాలాంధ్ర –తిరుపతి : గణనాథుని ఉత్సవాలు ఈ సారి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రభుత్వం ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసింది.ఉత్సవ కమిటీలకు ఇప్పటికే స్పష్టమైన నిబంధన అంశాలను సూచించిఉన్నామని దాని కనుగుణంగా అందరూ సహకరించి ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని ఆశిస్తున్నాను. జిల్లా ఎస్పీ. ఎల్. సుబ్బరాయుడు మంగళం రోడ్డు లోని వినాయక సాగర్ నిమజ్జనం ప్రాంతాన్ని ఆదివారం వినాయక సాగర్ కమిటీ సభ్యులు మరియు ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లపై పరిశీలించి సమీక్షించారు. రేపు మూడవరోజు అయినందున అధిక సంఖ్యలో భక్తులు వినాయక ప్రతిమలలో భారీగా వినాయక సాగర్ కు వచ్చి నిమజ్జనం చేసే సూచనలు ఉన్నందున ఆదిశగా పోలీస్ యంత్రాంగం గట్టి భద్రత ఏర్పాట్లతో పాటు బందోబస్తు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. వినాయక సాగర్ చుట్టూ అవసరమైన చోట బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు అన్ని చర్యలు చేడుతున్నామన్నారు.ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ముందుగానే పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి అక్కడ సరైన సదుపాయాలు ఉండే విధంగా ఏర్పాటు చేసి పార్కింగ్ ప్రదేశాలకు వెళ్ళే మార్గాలను చూపే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందికర వాతావరణం కలగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ , రెవెన్యూ, విద్యుత్ అగ్నిమాపక శాఖ అధికారులతో సమన్వయం ఏర్పరుచుకొని నిమజ్జనం సజావుగా జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అన్నారు.భద్రతా పరమైన అన్ని ఏర్పాట్లు పోలీస్ శాఖ ఏర్పాటు చేస్తుందని, అధిక సంఖ్యలో నిమజ్జనం చేయడానికి అందరూ తరలి వస్తారు కావున ప్రజలందరూ బాధ్యతగా నిబంధనలను పాటిస్తూ సంతోషకర వాతావరణంలో నిమజ్జనోత్సవంలో అందరు పాల్గొనాలని జిల్లా ఎస్పీ ఎల్ .సుబ్బరాయుడు రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకటరావు డిఎస్పీలు వెంకటనారాయణ, తిరుపతి రామకృష్ణ ఆచారి ట్రాఫిక్ అలిపిరి సీఐ రామ్ కిషోర్,మరియు మున్సిపల్ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం వారు పాల్గొన్నారు.

వాడవాడల పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య

విశాలాంధ్ర - చౌడేపల్లి : వినాయక చవితిని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా బొజ్జ గణపయ్య వాడవాడల పూజలు అందుకున్నాడు స్థానిక మృత్యుంజయేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో చౌడేపల్లి పట్టణ వినాయక యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన మోదక వినాయక స్వామి విశేష పూజలు అందుకున్నాడు ఉదయాన్నే విగ్రహ ఆవిష్కరణ తొలి పూజ మహా మంగళహారతి సాయంత్రం సహస్ర మోదుగ గణపతి హెూమం లాంటి కార్యక్రమాలు జరిగాయి నేతాజీ నగర్ బజార్ వీధి నాయుడు క్వార్టర్స్ రామస్వామి ఆలయం టీచర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో యువతీ యువకులు వినాయక ప్రతిమలను అమర్చి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు శెట్టిపేట వద్ద గల మోక్ష గణపతి ఆలయంలో ఎరగానిపల్లి మాదిరాజు లక్ష్మణ రాజు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి ప్రతి మండపం వద్ద అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేశారు.

ఊరూరా విగ్రహాలు... తొలగాలి విఘ్నాలు

విశాలాంధ్ర - వి.కోట: వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలో ఊరూరా వినాయక విగ్రహ మండపాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన విగ్రహ మూర్తులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అంతే భక్తితో భక్తులు సైతం స్వామి విఘ్నాలన్ని తొలగి పోవాలి అందరికీ శుభాలు కలగాలని కోరుకుంటూ... మండపాల తిరిగి దర్శించుకుం టున్నారు. కాగా మండలంలో సుమారు 150 కి పైగా వినాయక విగ్రహాల మండపాలను గ్రామస్తులు ఏర్పాటు చేసుకొని భక్తులకు అన్న ప్రసాదాలు అందిస్తున్నారు. సోమవారం నిమజ్జనాలను ఘనంగా నిర్వహించనున్నారు.

మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మస్థైర్యం, శారీరక దృఢత్వం :సిఐ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వలన ఆత్మశైర్యం, శారీరక దృఢత్వం పెరుగుతుందని శ్రీకాళహస్తి రూరల్ సిఐ రవినాయక్ అన్నారు. పట్నంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో కెనీ షితో ర్యూ కరాటేడొ ఇండియా ఆధ్వర్యంలో కరాటి బెల్ట్ ఫీడింగ్ ఈయామి నేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐ రవి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు కరాటేలోని బెల్ట్ ఫీడింగ్ కార్యక్రమం చాలా ముఖ్యమైనదని తెలిపారు. ఒక స్థాయి నుంచి ఇంకొక స్థాయికి రంగుల రూపంలో గుర్తించటం అని తెలిపారు. ముందుగా అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలో గోల్డ్,సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ ధనుష్, కమిటీ మెంబెర్లు సతీష్, సురేష్, గౌతమ్, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఏర్పేడు మండలం, బండారుపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని గ్రామంలో వినాయకుని ఊరేగింపు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి పాల్గొన్నారు. కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపులను ప్రారంభించి ఊరేగింపులో పాల్గొన్నారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో యువత ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాల ముందు కొబ్బరికాయలు కొట్టి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంతరం రాష్ట్రం అభివృద్ధి కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినాయకుడి ఆశీస్సులు ఉండి వరద ప్రభావిత ప్రాంతాలన్నీ సాధారణ స్థితికి రావాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎక్స్ సర్పంచ్ శివశంకర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్రమణ్య యాదవ్, శంకర్ రెడ్డి ధనంజయ రెడ్డి, భక్తి రెడ్డి భక్తవత్సల రెడ్డి, మురళి, వెంకటేష్, రాజా, హరి, శీను, శంకర యాదవ్, గురవయ్య యాదవ్, చంద్రారెడ్డి, భక్తి రెడ్డి, మాధవరెడ్డి, నాదమునిశెట్టి, మునిరత్నం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డిఇఓ ఆరోపణలపై హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వివరణ

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : గైడ్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషనర్ తుంగ శ్రీకాంత్ తీవ్రంగా ఖండిస్తూ, భారత దేశంలో కేంద్ర మానవ వనరుల మరియు క్రీడా మంత్రిత్వ శాఖ చే గుర్తింపు పొందిన రెండు స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలు ఉన్నాయని, భారత్ స్కౌట్స్ మరియు హిందుస్టాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ . ఈ రెండు కూడా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తమ స్కౌట్స్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఒకటే ఉందని, హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నకిలీదని తప్పుడు ప్రచారం జరుగుతోందని అదీ కూడా ప్రభుత్వ అధికారులు ఇలా ప్రచారం చేయడం నేరమని. దీనిపై కేంద్ర మానవ వనరుల మరియు క్రీడా మంత్రిత్వ శాఖ సెక్రటరీ శ్రీమతి.మీటా రాజీవ్ లోచన్ కి, కేంద్ర కేబినెట్ సెక్రటరీ వారికి, కంప్లైంట్ చేసామని, మరియు దీనిపై రాష్ట విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి కంప్లైంట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు తిరుపతిలో తమ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు ప్రారంభించ లేదని.విద్యాశాఖ వారు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కోసం ఎందుకు పదేపదే ప్రాకులాడుతున్నారో వారికే తెలియాలని, హిందూస్తాన్ స్కౌట్స్ అండ్ గ్గైడ్స్ మరియు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రెండు స్వచ్ఛంద సంస్థలే అని. ఏదీ ప్రభుత్వ సంస్థ కాదని తెలిపారు. హిందూస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియషన్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, వివిధ విభాగాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలను నిర్వహించడానికి అవసరమైన అనుమతులు ఉన్నాయని తెలిపారు. 2023 జూన్ నెలలో కమీషనర్ పేరుతో ఇచ్చిన పత్రిక ప్రకటన కాపీని చూపిస్తూ ఇలా తప్పుడు స్టేటేమెంట్ ఇవ్వడం ద్వారా మా సంస్థకు చెడ్డపేరు తేవాలనే ఆలోచన మానుకోవాలని హితవు పలికారు. తప్పనిసరిగా దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తామని. మా సంస్థ అభివృద్ధికి, పేరుకు భంగం కలిగించే అందరిపైనా సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని చెప్పారు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ పేరుతో గతంలో ఉద్యోగాల పేరుతో దోపిడీ, మరియు శ్రీవారి దేవస్థానంలో జరిగిన అవినీతిపై నేటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్నారో దేవునికే తెలియాలని, ఈ వీడియో నేటికీ యూట్యూబ్ లో ప్రాచుర్యంలో ఉందని.హిందూస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ విద్యార్థులలో క్రమశిక్షణ, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక లక్షణాలు పెంపొందించడం, సేవాకార్యక్రమాలను పెంపొందించడం స్కౌట్స్ అండ్ గైడ్స్ ముఖ్య ఉద్దేశం అని ప్రతి విద్యార్థి స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరడం ద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటకుంటారని, మరియు ఉన్నత విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉంటాయని, ప్రతీ విద్యార్థి స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరి దేశానికి సేవ చేయాలని తెలిపారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

క్లీనర్ మృతి , డ్రైవర్ కి గాయాలు

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలో ఆగి ఉన్న లారీని వెనుక వైపు నుండి మరో లారీ వేగంగా ఢీకొన్న సంఘటనలో క్లీనర్ మృతి చెందగా డ్రైవర్ కు గాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి సిఐ మద్దయ్య ఆచారి తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం సుమారు 7 : 30 నిమిషముల సమయంలో సేలం నుండి పశ్చిమ బెంగాల్ కు ఐరన్ ఓర్ తో వెళు తున్న లారీ పాకాల మండలం నేంద్రగుంట ఫ్లైఓవర్ వద్ద పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై ఆగి ఉండగా తుంకూరు నుండి భద్రాచలం కు కట్టెల లోడుతో వెళుతున్న టీఎస్ 04 ఏ యూ 65 59 నెంబర్ గల లారీ వెనక నుండి వేగంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో క్లీనర్ నాగరాజు(24)అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవర్ సాయిబాబా చేతికి గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పాకాల సిఐ మద్ధయ్య ఆచారి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన డ్రైవర్ ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. నాగరాజ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భద్రాచలం కు చెందిన లారీ పేపర్ లోడు ను తుంకూరు లో దించి అక్కడినుండి కట్టెల రోడ్డుతో భద్రాచలం కు వెళ్తోంది. లారీ క్లీనర్ డ్రైవింగ్ చేయడమే ఈ ప్రమాదానికి కారణంగా పోలీసులు భావిస్తున్నారు. ఈ సంఘటనపై సిఐ మద్దయ్య ఆచారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెలి విద్యలు ఎన్ని ఉన్నా కుల విద్యకు సాటిరాదు

విశాలాంధ్ర - రామ చంద్రాపురం : వెలివిద్యలు ఎన్ని ఉన్న కులవిద్యకు సాటిరాదు గువ్వల చెన్న వెలికాంతలందరున్న కులకాంతకు చాటి రాదు గువ్వల చెన్న... అన్న పద్య సారాంశాన్ని మర్చిపోకుండా కులవృత్తి కూడుబెడుతుంది, కులవృత్తిని ఎన్నటికీ మరిచిపోరాదని అన్నాదమ్ములిద్దరూ వినాయక చవితి సందర్భంగా కులవృత్తిలో నిమగ్నమైన అన్నద మ్ములు "అన్న నానుడిని తూచా తప్పక నిరూపిస్తున్న ఓ విశ్రాంత పోలీసు అధికారి. కులవృత్తులు చారిత్రక గర్భంలో కలిసిపోతున్న నేటి కాలంలో రామచంద్రాపురం మండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ ఆముదాల త్యాగరాజ శెట్టి తమ కులవృత్తి అయిన కుమ్మరి వృత్తిని వదిలిపెట్టకుండా తన కుటుంబ సభ్యులతో కలిసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా శనివారం మట్టితో వినాయక ప్రతిమలను చేసి అందరికీ అందించడం ఎంతో ప్రశంసనీయం.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించండి:సిఐ

విశాలాంధ్ర-ఏర్పేడు: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏర్పేడు సిఐ ఎస్ .జయచంద్ర సూచించారు. ఏర్పేడులో ఆదివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఐఐటి ఐజర్ వంటి కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఉండడంతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయం , ప్రసిద్ధిగాంచిన గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయం ఉండడం ఏర్పేడు మండలానికి గర్వకారణం అని అన్నారు. యువత గంజాయి,మద్యం వంటి చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏర్పేడు పోలీస్ స్టేషన్ పరిధికి పాపానాయుడుపేట ప్రాంతం సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని అందువల్ల ఆ ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలు అన్యాయాలపై ప్రత్యేక దృష్టి సారించలేక పోతున్నామన్నారు. అందు నిమిత్తం పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ ప్రాంతంలో పోలీస్ ఓపి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేస్తున్న వారిపైన చర్యలు తీసుకోండి

: టిడిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : తప్పుడు కథనాలతో చంద్రగిరి ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నాయకుడు పులువర్తి నానిపై దుష్ప్రచారం చేస్తున్న వారి పైన వెంటనే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని,ఎమ్మెల్యే నానిని అప్రతిష్టపాలు చేయడానికి వైసిపి కొంతమందిని ఉపయోగించి మన రామచంద్రాపురం,మన నెత్త కుప్పం,మన అనుపల్లి పంటి వాట్సప్ గ్రూపులలో నిరాధారమైన కథనాలను పంపుతూ శునకానందం పొందుతున్నారని చెప్పారు. అంతేకాక వైసిపి నాయకుల డైరెక్షన్ తో కథనాలను సాక్షి దినపత్రి కలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వివరించారు. రామచంద్రాపురం అనే బినామీ పేరుతో 8247552098 అనే సెల్ ఫోన్ నుంచి, మండలానికి చెందిన వ్యక్తి ముబైల్ నుంచి 974866623,మరొక గుర్తు తెలియని వ్యక్తి 808880866 సెల్ ఫోన్ నెంబరు నుంచి నిరాధారమైన కథనాలకు పాల్పడుతున్నారని తెలిపారు.వారిని గుర్తించి వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. .ఇలాంటి కథనాలతో నియోజకవర్గం లో శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని వివరించారు. ఫిర్యాదు చేసిన వారిలో చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధికార ప్రతినిధి చినబాబు, సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, కొల్లంగుంట మునిరామిరెడ్డి,జిల్లా పార్టీ కార్యదర్శి కోరా హరి ప్రసాద్,చంద్రగిరి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు కొట్టే ధనంజయ రెడ్డి,సి రామాపురం తదితరులు ఉన్నారు.

డివిసత్రంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర- దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని నెలబల్లి, అక్కరపాక, నేలపట్టు, పోలిరెడ్డిపాళ్లెం, గొల్లపాళ్లెం,తనయాలి, బూదూరూ తదితర గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఆదివారం పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలు వద్ద భక్తి భజనలు చేశారు.అనంతరం గ్రామంలోని యువత ప్రత్యేకంగా వినాయక విగ్రహాలు వద్ద ఆటలు,పాటలు నిర్వహించడంతో సందడి వాతవరణంగా నిండిపోయింది.దీనికి పలు గ్రామాల్లో అన్నదానం చేశారు.

జనసైనికులచే మట్టి విగ్రహాల పంపిణీ

విశాలాంధ్ర - తిరుపతి : పర్యావరణ హితమైన మట్టి వినాయకులని పూజించాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మూడవ డివిజన్ జనసైనికులు మట్టి వినాయకుని ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేశారు. జనసైనికులు గణేష్ రాయల్, దిలీప్ రాయల్, అశోక్ నాయుడులు లక్ష్మీపురంలోని సాయి బాబా ఆలయం వద్ద ఐదు వందలా పదహారు మట్టి వినాయకుల ప్రతిమలు ఏర్పాటు చేశారు. సాయిబాబా గుడిలో పూజలు అనంతరం ఈ ప్రతిమలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణీ చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం జనసేన లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నీటిలో త్వరగా కరిగిపోయే వినాయకులను పూజించడం వల్ల పర్యావరణానికి మంచిదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, మబ్బు దేవనారాయణ రెడ్డి, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కోడూరు బాలసుబ్రమణ్యం, కిరణ్ రాయల్, రాజా రెడ్డి, మహేష్ యాదవ్, ఆనంద్, గాలి శ్రీనివాసులు, ఐటి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దర్గా గంధమహొత్సవ కరపత్రాలు ఆవిష్కరించిన సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : హజరత్ జుమ్లే షాపీర్ దర్గా గంధ మహొత్సవ కరపత్రాలను శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ దర్గా నిర్వాహకులు సయ్యద్ బాబా ఫరీద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 29 వరకు జరుగు ఉరుసు కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దర్గా ఉరుసు కమిటీ ప్రెసిడెంట్ ఒరుగంటి నాగేశ్వరరావు, న్యాయవాదులు గరికపాటి రమేష్ బాబు, గుమ్మల రాజేశ్వరరావు, కన్వీనర్ జమ్రుద్ బాదుషా, మహమ్మద్ అన్సర్, దిలావర్ హుస్సేన్, దర్గా మసీద్ ఇమామ్ సాజిదులు ఖాదిరి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షాకిర్ అలీ, దర్గా సభ్యులు రహీం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కోలా ఆనంద్

విశాలాంధ్ర -తొట్టంబేడు: పట్టణ శివారులోని తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ కొత్త కండిగ గ్రామంలో చిర్ర మస్తానయ్య ,శైలజ నూతనంగా ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును ఏర్పాటు చేశారు. దీని ప్రారంభోత్సవానికి ఆదివారం స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులకు మంచి సర్వీస్లో బంకు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. నూతనంగా ప్రారంభించిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ వినియోగదారులతో నూతన పెట్రోలు బంకు కళకళలాడుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తొట్టంబేడు టిడిపి మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, పేట బాలాజీ రెడ్డి, బిజెపి నేతలు జి వి,అమర్నాథ్, సమీప ప్రాంత రైతులు, వినియోగదారులు, తదితరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

మామిడి చెట్లు పంపిణి



విశాలాంధ్ర - తొట్టంబేడు: చాగణం లలితమ్మ, భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 200 మామిడి చెట్లును హరిజనవాడ, గిరిజన వాడ, బీసీ కాలనీ, పూడి గ్రామాల్లో పంపిణి చేశారు. ఎస్టీ కాలనీలో ఎవరైతే స్వచ్ఛందంగా చెట్లు కావాల్సిన వారి ఫోన్ నెంబర్ తీసుకొని వాళ్లకి మరీ చెట్లు అందజేశారు. స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ సమన్వయంతో సెక్రెటరీ బాలమురళి సూచనలతో జలగం శంకర్ నాయుడు, జలగం హేమంత్, జలగం శ్యామ్, జలగం వేణుగోపాల్ నాయుడు, దక్కిలి ప్రభాకర్, కుమ్మరకుంట్ల ప్రసాద్, జలగం శేషయ్యల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నాలుగు అడుగులు ఎత్తున కడియం మామిడి మొక్కలు పంపిణి చేశారు. చాగణం లలితమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు దగ్గరుండి అందరికీ పంచిపెట్టారు. తమ గ్రామానికి చెందిన వారు చెట్లు పంపిణి చేయడం మాకెంతో గర్వంగా ఉందని గ్రామానికి ఏ అవసరమైనా ముందు వరుసలో చేస్తున్నటువంటి ట్రస్ట్ మేనేజర్ సీతారాం నాయుడుకి, ట్రస్ట్ చైర్మన్ చాగణం గౌరీశంకర్కి, వాళ్ల సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం: ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర - తిరుపతి : గణేష్ చతుర్థశి వేడుకలు తిరుపతిలో వేడుకగా ప్రారంభమైయ్యాయి. గణేష్ ప్రతిమలతో మండపాల్లోనూ, ఇళ్ళలో వినాయకుడు కొలువై పూజలు అందుకుంటున్నాడు. శనివారం ఉదయం తన నివాసంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన సతీమణి సత్యవతితో కలిసి గణనాథున్ని పూజలు నిర్వహించారు. తుడ మాజీ ఛైర్మన్ ఎన్వీ ప్రసాద్ ఈ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎన్జీఓ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో ఎమ్మెల్యే దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం తిరుపతిలోని పలు డివిజన్లల్లో ఎన్డీఏ కూటమి నాయకులు తాము ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను ఆహ్వానించి పూజలు నిర్వహించారు. శనివారం సాయంత్రం గణనాథుని నిమజ్జన కీలక వేదికైన వినాయకసాగర్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సందర్శించారు. తిరుపతి వరసిద్ధి వినాయక మహొత్సవ కమిటీ కన్వినర్ సామంచి శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వినాయకుని ప్రతిమలను నిమజ్జనం చేశారు. సోమవారం జరిగే నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. మున్సిపల్, పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో నిమజ్జనాన్ని పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎన్డీఏ నాయకులు సుగుణమ్మ, నరసింహ యాదవ్, ఎన్వీ ప్రసాద్, మబ్బు దేవనారాయణ రెడ్డి, పులుగోరు మురళీ, లక్ష్మీపతి రాయల్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, పొలకల మల్లిఖార్జున్, పూకా విజయ్ కుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, వెంకటేశ్వర రావు, కిరణ్ రాయల్, రాజారెడ్డి, మహేష్ యాదవ్, హరిశంకర్, సరితా నాగరాజు, బాబ్జి, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టయోటా కిర్లోస్కర్‌చే టి కేర్ కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : అసాధారణమైన అనుభవాలను అందించడం ద్వారా కస్టమర్ అంచనాలను అధిగమించాలనే నిరంతర ప్రయత్నంలో భాగంగా టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) వినూత్న కార్యక్రమం టి కేర్ ని ప్రారంభించినట్లు ఆ సంస్థ సేల్స్, సర్వీస్, యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ తెలిపారు. టీ కేర్ ప్రారంభం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కస్టమర్-సెంట్రిక్ విధానం ద్వారా నడిచే, "టి కేర్" కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచడానికి, దీర్ఘకాలిక సంబంధాలను పెంపొందించడానికి కంపెనీ అంకితభావాన్ని ప్రదర్శిస్తూ సమగ్రమైన సేవలను అందిస్తుందని తెలిపారు. టికెఎం ప్రస్తుతం 685 కస్టమర్ టచ్ పాయింట్‌లతో పాటు 360 టి స్పార్క్ అవుట్ లెట్‌లను కలిగి ఉంది, ఇది భారతదేశం అంతటా మొత్తం 1045 టచ్ పాయింట్‌లను కలిగి ఉంది, ఇది టొయోటా విభిన్న ఉత్పత్తులు, సేవలకు సులభమైన ప్రాప్యతను నిర్ధారిస్తుంది. ఈ కార్యక్రమాన్ని వినియోగదారులు విజయవంతం చేయాలని కోరారు.

ప్రధానోపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర - తడ : మండల పరిధిలోని కారూరు పంచాయతీ కాసింకాడు కుప్పం ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ.రఘురామయ్యను టీచర్స్ డే సందర్భంగా తిరుపతి జిల్లాలోని వే ఫౌండేషన్ వారిచే ఘనంగా సన్మానించారు. ఆదివారం తిరుపతిలో టీచర్స్ డే సందర్భంగా వే ఫౌండేషన్ వారిచే జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా కారూరు పంచాయతీ ఎంపీ యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘురామయ్యను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జి వెంకటనారాయణ టి గోపాల్ లలిత కుమారి సిఐ మధుసూదన్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త పాడె మోసిన డా.బడి సుధా యాదవ్

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం, పుదిపట్ల రజకుల కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్త బాల శనివారం మృతి చెందారు.ఆయన పార్థివ దేహానికి సర్పంచ్, టీడీపీ నేత డా.బడి సుధా యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.తనకు. మంచి ఆప్తుడు, గొప్ప మనసున్న బాలను కోల్పోయినందుకు చాలా బాధగా ఉందన్నారు.వారి కుటుంబానికి అండగా ఉంటానని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

వాడ వాడలా గణనాథుని ఉత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటిన గరం: వార్షిక వినాయక చవతి వేడుకలను పురస్కరించుకుని వాడ వాడలా గణనాథుని ఉత్సవ వేడుకలను సోమవారం వైభవపేతంగా నిర్వహించారు. కార్వేటినగరంలో గాండ్లమిట్ట కూడలిలో వినాక యువత ఆధ్వర్యంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో పూజా కార్యాక్రమాన్ని చేపట్టారు, అలాగే శివాలయం వీధిలో సుమారు రూ.1.80 లక్షల విలువ జేసే భారీ వినాయక విగ్రహాన్ని క్రేన్ సహాయంతో ఏర్పాటు చేశారు. స్థానిక భక్తులు భారీ విగ్రహానికి గజ మాలలు వేసి ఉండ్రాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా చిన్ననగర్ వీధిలో ఏర్పాటు చేసి న భారీ మట్టి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేపట్టి హారతులు పట్టారు. అదే విధంగా తూర్పు వీధి. బంగారమ్మ వీధి, కార్వేటినగరం పెద్ద దళితవాడ, పాదిరికుప్పం, కొల్లాగుంట, డీఎం పురం, కేఎం పురం, ఎర్రమరాజుపల్లి, గాజంకి, టీకేఎం పేట, సీడీ కండ్రిగ, కత్తెరపల్లి గ్రామాల్లో పెద్ద ఎత్తున వినాయ విగ్రహాలు ఏర్పాటు చేసి ఊరేగింపు నిర్వహించారు. గాండ్లమిట్ట కూడలి, చిన్ననగర్ వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - తిరుపతి : వినాయకునికి సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో ఘనంగా పూజలు రైల్వే కాలనీలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో శని ఆదివారం రెండు రోజులపాటు ఘనంగా పూజలు నిర్వహించారు. ఆదివారం జరిగిన పూజా కార్యక్రమానికి టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు శనివారం వినాయక చవితి పండుగ రోజున ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు నరసింహ యాదవ్ చేతుల మీదుగా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగంశెట్టి సుబ్బరామయ్య తో పాటు తిరుత్తని వేణుగోపాల్, పాల్గొన్నారు.

నేడు గ్రీవెన్స్ డే రద్దు

విశాలాంధ్ర- చిత్తూరు.: జిల్లా కేంద్రమైన చిత్తూరులోని జిల్లా సచివాలయంలో సోమ వారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అనివార్య కారణాల వల్ల రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు బైపాస్ జంక్షన్ లో వైజాగ్ నుండి చెన్నై కి వెళ్తున్న బస్‌లో గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని గూడూరు రూరల్ పోలీస్‌లు అరెస్ట్ చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సందర్భంగా గూడూరు రూరల్ ఎస్.ఐ మనోజ్ కుమార్ మాట్లాడుతూ గుంటూరు అనంతపురం జిల్లాలకు చెందిన నీలయ్య సంజయ్ కుమార్ ఉమాశంకర్ లు వైజాగ్ నుండి చెన్నైకి బస్సులో గంజాయిని తరలిస్తూ పట్టుబడినారు అన్నారు. గంజాయి విలువ సుమారు 3 లక్షల రూపాయలు ఉంటుంది అన్నారు. ఎవరైనా అక్రమంగా గంజాయి తరలిస్తే చట్ట పరమైన చర్యలు చేపడతామన్నరు. అనంతరం కేసు నమోదు చేశామన్నారు.

త్రాగునీటి సమస్య పరిష్కారం పట్ల హర్షం

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలోని ముద్దనపల్లి పంచాయతీలో గత కొంతకాలంగా త్రాగు నీటి సమస్యతో మహిళలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటూ సమీపంలోని వ్యవసాయ బావులు బోర్ల వద్ద నుంచి త్రాగునీరు తెచ్చుకునేవారు పండుగ సందర్భంగా సమస్య తీవ్రతరం కావడంతో పంచాయతీ ప్రజలు త్రాగునీటి సమస్య ను పరిష్కరించాలని కోరుతూ పలు మార్లు వినతి పత్రాలు అందజేయడంతో ఆదివారం పంచాయతీ సర్పంచ్ సికిందర్ మరియు పంచాయతీ సిబ్బంది తో కలిసి గతంలో చెడిపోయిన బోరుబవిని రీబోరు చేయించి అందుకు సంబంధించిన పైపులు తదితర వాటిని అమర్చడంతో త్రాగునీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

వేనాడు గందోత్సవానికి భారీ బందోబస్తు

విశాలాంధ్ర-తడ: ఈనెల 10వ తేదీ మంగళవారం వేనాడు దీవిలో వెలసియున్న బాబా హజరత్ షేక్ దావుద్ షా వలిల్లాహ్ అల్లా తాత దర్గా గందోత్సవానికి వందమంది పోలీసు బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం సూళ్లూరుపేటలో ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వేనాడు గ్రామంలో వెలసి ఉన్న అల్లా తాత గందోత్సవానికి నాయుడుపేట డివిజన్ డిఎస్పి పర్యవేక్షణలో ముగ్గురు సిఐలు, 8 మంది ఎస్ఐలు, 100 మంది పోలీసు సిబ్బందితో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గందోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు భక్తులు కార్యనిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలోని సునీల్ కుమార్ నగర్‌లో వాటంబెడు బ్రదర్స్ సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం పై ప్రతిష్ఠించే ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్ అతిథులకు, దాతలకు దేవస్థానం నిర్మాణ కమిటీ సభ్యులకు కండువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాటం బెడు శివ కుమార్, వాటం బెడు హరి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలువలు నిర్మించారు.. పైన మూతలు మరిచారు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం పంచాయతీ పరిధిలోనే పద్మ సరస్సు గొల్ల ఇండ్ల వద్ద మూడు సంవత్సరాల క్రితం డ్రైనేజీ కాలువలు నిర్మించారు. డ్రైనేజీ కాలువలు పైన మూతలు ఏర్పాటు చేయలేదని గ్రామస్తులు ఆరోపించారు. డ్రైనేజీ కాలవల్లో నీరు నిల్వ ఉండడంతో దోమలు బెడద అధికంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపట్టేటప్పుడు అధికారుల పర్యవేక్షణ లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అదేవిధంగా గ్రామంలో కొన్ని లక్షలు రూపాయలు ఖర్చుపెట్టి మంచినీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. ట్యాంక్ నిర్మాణం పూర్తి అయి ఏడాది గడుస్తున్నా పైపులు ఏర్పాటు చేయలేదని దీంతో నీటికి ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. ఉన్న ఒక్క రోడ్డుకి సిమెంటు రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. ఇకనైనా అధికారుల స్పందించి తాగునీలు, నీరు నిల్వ లేకుండా అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

కుడుమ పిండితో వినాయకుని ఏర్పాటు చేసిన చిన్నారి

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగర్ గ్రామంలోని నివసించు రమేష్ భారతి దంపతుల గోపిక శ్రీ పుత్తూరు లోని నారాయణ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్నది. కుడుమ పిండితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆ వీధివాసులను ఎంతగానో ఆకట్టుకుంది. పలువురు భక్తులు ఆ చిన్నారిని చూసిసంతోషం వ్యక్తం చేసి ప్రశంసలు కురిపించారు.

వరద బాధితులకు దాతలు చేయూత

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణం బనిగి సాహెబ్ పేట ప్రాంతానికి చెందిన గురవయ్య నాయుడు ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సీఎం సహాయ నిధికి ఒక లక్ష పదివేల రూపాయలు సీఎం సహాయ నిధికి విరాళం అందజేయడం అభినందనీయమని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు. గూడూరు పట్టణం బనిగి సాహెబ్ పేట ప్రాంతంలో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు ఆ ప్రాంత టిడిపి నాయకులు 1,10,000 రూపాయల చెక్కును అందజేశారు. బలిజ కమ్యూనిటీలో 90 శాతం మంది ప్రజలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచేందుకు సహకరించారని వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని సుందర్ మహల్ కాంప్లెక్స్‌లో బలిజ అభ్యుదయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధికి 2 లక్షల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు అందజేశారు. అదేవిదంగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట రమణ రెడ్డి 55 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కి అందచేశారు. ఈ కార్యక్రమంలో చదలవాడ హరిబాబు, శీలం కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవ సంధి వినాయకులకు పట్టు వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వినాయక చవితి పండుగ సందర్భంగా నాలుగు మాడ వీధుల్లో ఉన్న నవ సంది వినాయకులకు ముక్కంటి ఆలయం తర పున స్వామి వారికి పట్టు వస్త్రాలు అందించడం ఆనవాయితీగా వస్తుంది. దీంతో శనివారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు తల్లి బొజ్జల బృందమ్మ ఆలయంలోని అలంకార మండపం నుంచి వేద పండితుల వేద మంత్రాల నడుమ ఊరేగింపుగా నవ సంది వినాయకులు మండపాల కమిటీ సభ్యులు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నేత రాష్ట్ర కార్యదర్శికోలా ఆనంద్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, చెంచయ్య నాయుడు, లక్ష్మనేని మధుబాబు, కన్నలి ప్రతాపరెడ్డి, మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్, మాజీ పాలకమండలి సభ్యులు గురప్ప శెట్టి, నాగమల్లివినయ్, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మురళి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు ముదిరాజ్ సేవ సంఘం మండల అధ్యక్షులు మురళి(కోళ్ల చిన్న) తన సేవా తత్పరతను చాటుకున్నారు. ముదిరాజ్ సేవా సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల మదనంజేరి పంచాయతీ తొండగులి ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు నోటు పుస్తకాలు,పెన్నులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలోనే తాజాగా శనివారం వినాయక చవితి పండుగను పురస్కరించుకొని సత్యవేడు పట్టణంలో పలుచోట్ల వినాయక ప్రతిమలు ఏర్పాటుకు గాను సొంత నిధులతో ఆర్థిక చేయూత అందించారు. ఈ క్రమంలో సత్యవేడు దళితవాడ,పల్లాపు వీధి, కుమ్మరిగుంట, అల్లాస్వామివీధి, దేవాంగపురం, పిల్లారి గుడి,బీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటు నిమిత్తం ఆయా వినాయక యువజన సంఘాల సభ్యులకు 2000 నుంచి 11000 వరకు ముదిరాజ్ సేవా సంఘం మండల అధ్యక్షుడు మురళి ఆర్థిక చేయూత అందించారు.

రేణిగుంటలో వైభవంగా వినాయకచవితి

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట పట్టణంలో వాడ వాడలా ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకలు ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి నియోజక వర్గం బిజెపి ఇంచార్జ్ కోలా ఆనంద్, తిరుపతి రష్ హాస్పిటల్ అధినేత ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, వైఎస్ఆర్ వైఎస్ఆర్పిపి నాయకులు సిద్దారెడ్డి భారీ ఎత్తున ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధానంగా రేణిగుంట స్థానిక రైల్వేస్టేషన్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన భారీ వినాయకుని విగ్రహం అందరిని ఆకట్టుకుంది. శ్రీకాళహస్తి నియోజక వర్గం శాసనసభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డి స్వామి వారిని దర్శించుకొని వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. వియస్ ధర్మరాజులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయకచవితి వేడుకలను వినాయక ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో దాదాపు 30 సంవత్సరాల నుండి నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం దీప కాంతుల మధ్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. రెండు రోజుల పాటు పాట కచేరీ డ్యాన్స్ ప్రోగ్రాం చేశామని, మూడవ రోజున భారీ ఎత్తున ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి యస్ ధర్మరాజులు, వి.యస్ శ్రీను, యస్ జి రమేష్, బాబు, మిత్ర, టిడిపి శ్రేణులు డిబి నాథం, జికె మునీర్, ఆఫ్రోజ్, కొరియర్ రవి పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో మొట్టమొదటిసారిగా వినాయక చవితి ఉత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తుమ్మలగుంటలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద 27 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త దొడ్డ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దొడ్డ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తుమ్మలగుంటలో మొట్టమొదటిసారిగా వినాయక చవితి ఉత్సవాలు 1997 సంవత్సరంలో ప్రసన్న ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి ప్రారంభించి నేడు తుమ్మలగుంటలో వీధి వీధిన ప్రతి ఒక్కరూ వినాయక చవితి ఏర్పాటుచేసి ఈ ఉత్సవాలన్నీ చేసుకుంటుంటే ప్రతి పిల్లవాడు లోనూ ప్రతి ఒక్కరిలోనూ భక్తి భావాలు పెరుగుతాయని నేడు తుమ్మలగుంట పంచాయతీలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాలను చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది ఎందుకంటే 1997లో మేము నిర్వహించేటప్పుడు ఒకే ఒక్కటి తుమ్మలగుంటలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వద్ద నుంచే ప్రారంభించిన నేడు పంచాయతీలోని సుమారు 30 నుంచి ప్రతి అపార్ట్మెంట్లో టివి కూడా లెక్కేస్తే 50 ప్లేస్ లో వినాయక ఉత్సవాలు జరుగుతుంటే గ్రామం అంతా భక్తి భావాలతో పూజలు నిర్వహిస్తుంటే చాలా చాలా ఆనందంగా ఉంది గ్రామ ప్రజలకు గ్రామాలకు చిన్నపిల్లలు జ్ఞానము సిద్ధి బుద్ధి విద్య అన్నీ కూడా ఆ విఘ్నేశ్వర ద్వారా ప్రతి ఒక్కరికి ఆ వినాయకుని ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను మరియు శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి యువజన సంఘం తుమ్మలగుంట.

ఏరియా ఆసుపత్రి నందు ఉచిత అన్న ప్రసాదం పంపిణీని ప్రారంభించిన బొజ్జల రిషిత రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అన్ని దానములలో కల్లా అన్నదానం గొప్పదని అన్నము పరబ్రహ్మస్వరూపమని, అన్నదానం కోటి గోవులతో సమానమని ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషిత రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏరియా హాస్పిటల్ నందు ముక్కంటిఆలయం తరపున ఉచిత అన్న ప్రసాదం కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కి వచ్చే రోగుల బంధువులకు ఆలయం తరపున అన్న ప్రసాదం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచించడంతో ఆలయ అధికారులు డిప్యూటీఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, అన్నదానం ఇంచార్జ్ సారధి సారధ్యంలో హాస్పిటల్లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి రిషిత రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు వంద పడకల ప్రాంతీయ వైద్యశాల నందు రోగుల బంధువులకు రోగులకు ఆలయం తరపున అన్న ప్రసాదం అందించడం జరుగుతుందని గత టిడిపి ప్రభుత్వ హాయంలో నిర్విరామంగా ముక్కంటి ఆలయం తరపున ఏరియా ఆసుపత్రి నందు ఉచిత అన్న ప్రసాదం నిర్వహించే వారని వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనిని పట్టించుకోకుండా ఎన్నికలకు మూడు నెలల ముందు హడావిడిగా ప్రారంభించి చేతులు దులుపుకున్నారని తమ ప్రభుత్వం అధికారంలో చేపట్టిన రెండు నెలల్లోనే ఏరియా ఆసుపత్రి రోగులకు వారి బంధువులకు ముక్కంటి ఆలయం తరపున ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని తిరిగి పునః ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే ఏరియా ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో తీర్చి దిద్దుతామనితెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు, విజయ్ కుమార్ నాయుడు, మాజీ కౌన్సిలర్ దుర్గ, కన్నలి ప్రతాప్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మిన్నల్ రవి, నాగమల్లి వినయ్, మునిరాజు యాదవ్,ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ విజయలక్ష్మి, ఏరియా ఆసుపత్రి సిబ్బంది, ముక్కంటి ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో.. ఆకట్టుకున్న తమలపాకు వినాయకుడు



విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ప్రతి ఏటా తుమ్మలగుంట గ్రామంలో వివిధ రకాల ఆకృతులతో వినాయకుని ప్రతిమలను తయారు చేయించి భక్తుల సందర్శనార్థం ఏర్పాటు చేయడం ఆనవాయితీ. అందులో భాగంగా ఈ ఏడాది వినాయక చవితికి తమలపాకులతో వినాయకుని ప్రతిమను తయారు చేయించి భక్తుల సందర్శనార్థం ఏర్పాటు చేశారు.వినాయకచవితి పర్వదినాన తిరుపతి నగరంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి తమలపాకు వినాయకుని దర్శించారు.తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తమలపాకు వినాయకుని ప్రతిమను ఆవిష్కరించిన తరువాత గణపతి పూజలో ఆయన పాల్గొన్నారు.తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద తమలపాకు వినాయకుడు భక్తులకు కనువిందు కలిగించాడు. వినాయకచవితి పర్వదినాన వినాయకుని భక్తులు పెద్ద ఎత్తున తుమ్మలగుంటకు చేరుకుని తమలపాకు వినాయకుని దర్శించారు.బాలవినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటైన తమలపాకు వినాయకునికి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. వేదపాఠశాల పిల్లలతో పాటు పండితులు గణనాథునికి మంత్ర పఠనంతో పాటు కలశపూజ, గణపతి ఆరాధన, గణేశ శతనామావళి వంటి పూజాదికాలను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. అనంతరం స్వామి వారికి ఇష్టమైన కుడుములు, మోదకాలు, రకరకాల పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. ఆ తరువాత ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.సినీ ఆర్కిటెక్చర్ పర్యవేక్షణలో సెట్టింగ్ ఏర్పాటు...అడవిలో తమలపాకు వినాయకుడు కొలువుదీరియున్నట్లుగా హైదరాబాదు చలనచిత్ర రంగం నుంచి వచ్చిన ఆర్కిటెక్చర్ మురళి తన సిబ్బందితో కలిసి భారీ సెట్టింగ్ ఏర్పాటు చేయించారు. ఆర్కిటెక్చర్ ల పర్యవేక్షణలో 10మంది కార్మికులు, 7 రోజుల పాటు శ్రమించి పదివేల తమలపాకులను ఉపయోగించి వినాయకుని ప్రతిమను తయారు చేశారు. పర్యావరణ రహితంగా బంకమట్టి, పేపర్ గుజ్జు, కాలుష్య రహిత రంగులతో చూడముచ్చటగా తయారైన తమలపాకు వినాయకుడు అందరినీ ఆకట్టుకుంటున్నారు. తమలపాకు వినాయకుని దర్శనార్థం వచ్చిన భక్తుల తాకిడికి తుమ్మలగుంట గ్రామంలో ఒక గంట సమయం ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డితో పాటు ఆయన ఇద్దరు కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు బాల వినాయక కమిటీ సభ్యులతో కలిసి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు.

చినుకు పడితే చిత్తడే..

- అధ్వానంగా పారిశుద్ధ్యం - కన్నెత్తి చూడని అధికారులు
- స్వైర విహారం చేస్తున్న దోమలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణ సమీపంలోని నారాయణపురం గ్రామంలో చినుకు పడితే చిత్తడే రోగాల బారిన పడి మంచాలకే పరిమితమవుతున్న అధికారులు గ్రామం వైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు వాపోతున్నారు. వినాయక చవితి సందర్భంగా దూర ప్రాంతాల నుంచి సొంత ఊరికి రావడంతో రోడ్ల పరిస్థితి చూసి అవాక్కవుతున్నారు. బురద భయంగా ప్రధాన రోడ్లు, అధ్వానంగా పారిశుధ్యం రంగు మారి వస్తున్న త్రాగునీరు. దీంతో గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. పట్టణానికి అతి సమీపంలో ఈ గ్రామంలో పాలకులు మారినా, అధికారులు మారినా, సమస్యలు మాత్రం పరిష్కరించలేకపోతున్నారు. ఇక గ్రామంలోని హరిజనవాడలో సిసి రోడ్లపై బురద సైడ్ కాలవల్లేక దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో సీజనల్ వ్యాధులు అధికమవుతున్నాయి. ఇకనైనా సంబంధిత మండల అధికారులు, సచివాలయ అధికారులు గ్రామంలోని సమస్యలు పరిష్కరించి రోడ్లపై కనీసం బ్లీచింగ్ పౌడర్ అయిన చల్లండి అంటూ కోరుకుంటున్నారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోటా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి, సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోటా వినాయకు డిని ప్రార్థించారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అంటూ పట్టణంలో రెండు ప్రాంతాల్లో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ కార్యక్రమంచేపట్టారు. జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు తోట గణేష్ ఆధ్వర్యంలో రామసేతు వంతెన, బాయ్స్ హై స్కూల్ వద్ద 300 వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. తొట్టంబేడు మండల అధ్యక్షుడు పేట చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో 300 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినుత కోటా మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, నియోజకవర్గ, తెలుగు ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతా లలో ముఖ్యమైన సిద్ధాంతం పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి, సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. ప్రజలందరూ తప్పక మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని విజ్ఞప్తి చేశారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు పేట చంద్రశేఖర్, లక్ష్మి, రాజ్యలక్ష్మి, పేట చిరంజీవి, జ్యోతి రామ్, వెంకట రమణ, గురవయ్య, ఉదయ్, సురేష్, వంశీ, గంధం శ్రీనివాస్, లక్ష్మణ్, ఈశ్వర్, మని, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కాలనీలో మట్టి వినాయక విగ్రహాలు, చీరలు పంపిణీ చేసిన బొజ్జల రిషిత రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వినాయక చవితి సందర్భంగా పేద ధనిక మతి తరగతి అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని లక్ష్యంతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఊరందరు గ్రామంలోని దళిత గిరిజన కాలనీలోని నిరుపేదలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు మహిళలకు నాణ్యమైన చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పండగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా మట్టి వినాయకుని విగ్రహాలను చీరలను పంపిణీ చేసిన బొజ్జల రిషితా రెడ్డికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నాగమల్లి వినయ్, బాలాజీ రెడ్డి, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోటుగారి భాస్కర్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పోటుగారి భాస్కర్ నియమితులయ్యారు. ఈ మేర కు రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. మొదటి నుండి పోటుగారి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ కోసం గ్రామ స్థాయి నుండి కష్టపడి పనిచేస్తూ వెదురుకుప్పం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా, గంగాధర నెల్లూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, వెదురు కుప్పం మండల కాంగ్రెస్ అధ్యక్షు డిగా, చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా రెండు పర్యాయాలు పనిచేసినట్లు చెప్పారు. గత సంవత్సరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షు లుగా నియమితులై గత ఎన్నికల్లో తనదైన శైలిలో పార్టీ కోసం కష్టపడి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మెప్పు పొందినట్లు సమా చారం. చిన్ననాటి నుండి క్రమశిక్షణ గల,నిబద్ధత గల నాయకుడిగా అంచలంచలుగా ఎదుగుతూ నేడు మళ్లీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మకు తాను కృతజ్ఞుడుగా ఉంటూ తనకు అప్పజెప్పిన పదవిని బాధ్యతగా చేపట్టి చిత్తూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని పోటుగారి భాస్కర్ తెలిపా రు. వీరి నియామకంపై మండల అధ్యక్షుడు కందుకూరి ఉమేష్, జీకే నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.

గురువులను గౌరవించడం అందరి బాధ్యత

విశాలాంధ్ర-గూడూరు: భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉంటుందని అలాంటి గురువులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు. గూడూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఉపాధ్యాయులను సన్మానించి వారి వద్ద నుండి ఆశీర్వాదాన్ని పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైందని అలాంటి ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహోన్నతుడు డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ అని ఆయన పుట్టినరోజును దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం ఆయనకు ఇచ్చే గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రగతి సేవా సంస్థ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు పండ్ల మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర జెటిడి మరియు బెంగళూరు యక్ష వారి సౌజన్యంతో గ్రామీణ పేద మహిళలకు పండ్ల మొక్కలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా పలమనేరు పరిసర గ్రామాలలో హైబ్రిడ్ నేరేడు మొక్కలు ఆదివారం పంచారు. పర్యావరణ ప్రేమికులైన సాఫ్ట్వేర్ ఉద్యోగ స్తులు గ్రామీణ మహిళలకు పండ్ల మొక్కలు కొని వారు ఆర్థికంగా బలోపేతం అవ్వడమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు చేసిన వారు అవుతారనే ఉదేశ్యం తో మొక్కలు పంచే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మీరు మొక్కలు నాటలేనప్పుడు నాటగలిగిన వారికి ఇవ్వాలని మల్లిచెట్ల దేవేంద్ర కోరారు.

సిఎం సహాయనిధికి రూ.25 వేలు వితరణ

విశాలాంధ్ర-కోట: టిడిపి తిరుపతి పార్లమెంట్ మైనా రిటీ సెల్ నాయకుడు షేక్ జలీల్ అహ్మద్ ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయా న్ని ఆదివారం టీడీపీ మండల కన్వీనర్ మద్దాలి సర్వోత్తమ్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకోకుండా సంభవించిన విపత్తులో నష్టపోయిన ప్రతి ఒక్కరినీ తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకుం టుందని పేర్కొన్నారు. వరద భాదితులకు సాయం చేసేందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు దేశ నలుమూలు రాష్ట్ర వ్యాప్తంగా అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ఉద్యోగులు తమ వేతనాల నుండి సాయం అందిచి తమ సేవా తత్పరతను చాటుతున్నారని అభినందించారు. ఈ విపత్తుకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్పందించాలని ఆయన కోరారు.

టిడిపి నేత చిన్నబ్బా మృతదేహానికి నివాళులు

విశాలాంధ్ర-గంగాధర్ నెల్లూరు: జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం సోదరుడు టిడిపి సీనియర్ నేత చిన్నబ్బ శనివారం నాడు ఆకస్మిక మృతి చెందారు ఆయన మృతదేహానికి గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే థామస్ ఆదివారం నాడు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి చెందడం పార్టీకి తీరని లోటని ఆయన మన మధ్య లేకపోయినా ఆయన పార్టీకి చేసిన సేవలు ఎప్పుడు గుర్తుంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతదేహానికి నివాళులర్పించారు.

బిజెపి సభ్యత్వం నమోదు

విశాలాంధ్ర-పాలసముద్రం: బిజెపి సభ్యత్వం నమోదు చేసుకొని దేశ అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం నాడు మండలంలోని పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన సభ్యత్వ నమోదు పై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు జీకే చౌదరి రాజేందర్ బాలసుబ్రమణ్యం వెంకటేశులు మురగదాస్ శీను ఈశ్వర్ రాజు గోపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే 'పొలం పిలుస్తోంది'

ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చేందుకే పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. వ్యవసాయ విస్తరణలో భాగంగా చేపడుతున్న పొలం పిలుస్తోంది గోడపత్రికలను మండల వ్యవసాయ అధికారులతో కలిసి నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, గృహము నందు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడి తో అధిక ఉత్పత్తి సాధించి రైతుల నికర ఆదాయం పెంచడానికి వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి వ్యవసాయం ను లాభసాటిగా మార్చేందుకె ప్రతి మంగళవారం బుధవారం నాడు ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. రైతులు ఆధునిక పరిజ్ఞానం ద్వారా వ్యవసాయ మెలకువలు తెలుసుకొని అధిక పంట దిగుబడి సాధించి తమ ఆదాయం పెంచుకోవాలని కోరారు. ఈ

కార్యక్రమంలో వడమాల పేట మండలం వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, నగరి ఏవో రాఘవ, విజయపురం వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-సత్యవేడు: మండలంలో వినాయక చవితి వేడుకలు అంబరాన్నంటాయి. శనివారం వినాయక చవితిని పురస్కరించుకుని మండలం లోని అన్ని పంచాయతీల్లో వాడవాడల చలువ పందిల్లు వేసి బొజ్జ గణపయ్య ప్రతిమలను స్థాపించారు. వినాయక మండపాలను విద్యుద్దీ పాలతో అలంకరించారు. అనంతరం వినాయక విగ్రహాలను వివిధ పుష్పాలతో అలంకరించి స్వామివారికి బంగారు ఆభరణాలను తొడిగారు. దీంతోపాటు చలువ పందిళ్లను మామిడి తోరణాలతో అలంకరించడం జరిగింది. ఇందులో భాగంగా సత్యవేడు పట్టణం పల్లాపు వీధిలో ఏర్పాటుచేసిన మండపంలో దాదాపు పది అడుగుల విగ్రహాన్ని స్థాపించారు. ఈ నేపథ్యంలో స్వామి ఆలయ పూజారి చంద్రశర్మ సాంప్రదాయ పద్ధతిలో పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు బొజ్జ గణపయ్యను దర్శించుకుని పూజలు నిర్వహిం చారు. వినాయక యువజన సంఘం సభ్యులు లోకబాబు, ఎస్.హరీష్, లక్ష్మీకాంతం, తరుణ్, తులసి, మాధవసాయి, గురుప్రసాద్ తదితరుల పర్యవేక్షణలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముదిరాజ్ సేవా సంఘం మండల అధ్యక్షులు మురళి (కోళ్లచిన్న) వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. బొజ్జ గణపయ్యను దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదలను పంపిణీ చేశారు. ఇదే తరహాలో ప్రతి ఇంట్లోనూ మట్టి ప్రతిమ ఏర్పా టు చేసి భక్తులు పూజలు నిర్వహించారు. ముఖ్యంగా స్వామివారికి పిండి వంటలు, ఉండ్రాళ్ళు, చెరకు, అరటి పళ్ళు నైవేద్యంగా సమర్పించి ధూప దీపాలతో హారతులు ఇచ్చారు. వాడవాడల ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను 3, 5వ రోజు గంగలో నిమజ్జనం చేయనున్నారు.

కుప్పిగాని పల్లెలో పది సవర్ల బంగారం చోరీ

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని కుప్పిగాని పల్లి గ్రామంలో శనివారం 10 సవర్ల బంగారం చోరీకి గురైంది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కుప్పిగాని పల్లె గ్రామానికి చెందినటువంటి ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి రవి ఇంట్లో శనివారం రాత్రి 10 సవర్ల బంగారం చోరీకి గురైందని యజమాని రవి కంప్లైంట్ మేరకు ఆదివారం ఉదయం సంఘటన స్థలానికి తమ సిబ్బంది క్లూస్ టీం మరియు డాగ్ స్క్వాడ్ లతో వెళ్లిన ఎస్ఐ రామ్మోహన్. సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు, బాధితుడు ఇచ్చిన వివరాల మేరకు శనివారం జరిగిన వినాయక చవితి పండగను ఉద్దేశించుకుని తమ ఇంట్లో ఏర్పరచుకున్న మట్టి వినాయకునికి బంగారం గొలుసును వేసి పూజలు చేశారు, అనంతరం తమ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్దకు తమ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారని, పూజ కార్యక్రమం తర్వాత తిరిగి తమ ఇంటికి వచ్చి చూస్తే ఇంట్లోని వినాయక విగ్రహానికి వేసినటువంటి బంగారం గొలుసు, బీరువాలోని కాసుల దండ మరియు ఒక జత కమ్మలు కనిపించలేదని గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లి ఉంటారని అనుమానిస్తున్నారు. ఆదివారం ఉదయం గుడిపాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు, దొంగతనం చేసినటువంటి వ్యక్తులని అతి తొందరలో పట్టుకుంటామని ఎస్సై రామ్మోహన్ అన్నారు.

వికృతమాల వద్ద పోలీసులు తనిఖీ

విశాలాంధ్ర-ఏర్పేడు: తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఏర్పేడు సీఐ ఎస్ జయచంద్ర ఆదివారం తెల్లవారుజామున వికృతమాల నీలాద్రి అపార్ట్మెంట్, టిడ్కో ఇళ్ల వద్ద కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీలో గంజాయి, మద్యం, ఇతర మాదకద్రవ్యాలు ఏమైనా ఉన్నాయేమోనని తనిఖీలు నిర్వహించారు. నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులు సంచారం కానీ, అనుమానిత వ్యక్తుల కదలికలు ఏమైనా ఉన్నాయేమోనని ఆరా తీశారు. అపార్ట్మెంట్లలో నివసించే గృహాల తనిఖీలో సరైన రికార్డులు లేని 13 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను ఏర్పేడు పోలీస్ స్టేషన్‌కు తరలించి సీజ్ చేశారు. తనిఖీలలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా టిక్కీరాయల్

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా టిక్కీ రాయల్ నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల ఉత్తర్వులు జారీ చేశారు. టిక్కీ రాయల్ ఐదు పర్యాయా లుగా వరుసుగా చిత్తూర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నిక కావడం విశేషం. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, షర్మిల రఘువీరారెడ్డి, కంచన వేణుగోపాల్ రెడ్డిలకు టిక్కీ రాయల్ ధన్యవాదాలు తెలిపారు.

ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడమే మానవత్వం

విశాలాంధ్ర-చిల్లకూరు: ఇటీవల బుడమేరు పొంగడంతో వరదల కారణం గా విజయవాడలోని పలు ప్రాంతాలు జలమయమై వారం రోజులుగా నీటిలోనే ఉంటూ అవస్థలు పడు తున్న ప్రజలను ఆదుకొని వారి ఆకలి తీర్చడం కోసం రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు 15 రకాల నిత్యావసర సరకులను రెండు రోజులలో 800 కుటుంబాలకు తమ స్వహస్తాలతో అందచేయడం జరిగింది. షుమారు 10 లక్షల విలువ కలిగిన సరుకులను తమ సతీమణి శిరీష, సోదరుడు రామానాయుడు మరియు ట్రస్టు సభ్యుల మద్దతు సహకారంతో నాలుగు ట్రాక్టర్ల ద్వారా విజయవాడ నగరం లోని వరద ప్రభావిత ప్రాంతాలైన చిట్టి నగర్, నున్న, కండ్రిగ, సింగ్ నగర్ మరియు భవానిపురం లలోని ప్రజలకు అందచేసారు. గతంలో కేరళ రాష్ట్రంలోను, మన ఆంధ్రప్రదేశ్ లోను వరదలు సంబవించిన సమయంలోను రాజనేని ట్రస్టు వారు భాదితులను ఆదుకున్న విధంగానే ఈ విపత్కరపరిస్థితుల్లో నూ ధైర్యంగా, ఉత్సాహంతో తమ వంతు సాయం అందించారు.

ఘనంగా నితిన్ సంపత్, అభిరామిల వివాహం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: నరువి ఆసుపత్రి వ్యవస్థాపకుడు డాక్టర్ జీవీ సంపత్ కుమారుడు నితిన్ సంపత్ వివాహం అడయార్ ఆనంద్ భవన్ ఎండీ కెటి వెంకటేషన్ కుమార్తె అభిరామితో ఈ నెల 5న ఘనంగా జరిగింది. చెన్నై నీలాంగరై లోని ఆర్కే కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ వివాహానికి పలువురు వీఐపీ లు, మంత్రులు, జడ్జీలు హాజరయ్యి వధూవరులను ఆశీర్వదించారు. వారిలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీరుసెల్వం, మాజీ గవర్నరు తమిలిసై సౌందర రాజన్, మాజీ కేంద్ర మంత్రి జీకే వాసన్, టీటీడీ బోర్డ్ మాజీ సభ్యుడు శేఖర్ రెడ్డి, యూనివర్సిటీల చాన్సలర్లు తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా 'కథా ప్రపంచం' పుస్తకం ఆవిష్కరణ

విశాలాంధ్ర-పలమనేరు: అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా పలమనేరు గ్రంథాలయంలో సాహిత్య కార్యక్రమాన్ని పలమనేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయంలో కథా ప్రపంచం 2023 పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....భాషా సంస్కృతులను ప్రతిబింబించేదే మంచి కథ అని తెలుగు సాహిత్య వికాసానికి కథల పోటీలు ఉపయోగపడతాయన్నారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కథల పోటీలు నిర్వహించటం, బహుమతి పొందిన కథలతో కథా సంకలనాలు వెలువరించడం గొప్ప విషయం అన్నారు. విలక్షణమైన కథలు కథాప్రపంచం కథల సంకలనంలో ఉన్నాయన్నారు. అలాగేలిలో దివంగత కెమిస్ట్రీ అధ్యాపకులు మలిశెట్టి సీతారాం గారి పేరిట నెలకొల్పిన ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ జాతీయ స్థాయిలో నిర్వహించిన తెలుగు కథల పోటీలో బహుమతి పొందిన కథలతో ప్రచురితమైన కథా ప్రపంచం 2023 కథా సంకలనం అని కొనియాడారు. ప్రముఖ కథా నవలా రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తిలి ,పలమనేరు రచయితల సంఘంలి గౌరవ అధ్యక్షులు ఆర్. మాధవ్ కథా ప్రపంచం 2023 పుస్తకాన్ని ఆవిష్కరించారు. లిఖిత ప్రపంచం 2023 కథా సంకలనాలను ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరఫున మలిసెట్టి శ్యాం ప్రసాద్ రచయితలకు, పాఠకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డి.కుమార్ స్వామి రెడ్డి, పలమనేరు బాలాజీ రచయితలు యుగంధర్, దోర్నాదుల సిద్ధార్థ, చంద్రశేఖరయ్య, డాక్టర్ మల్లిచెట్ల దేవేంద్ర, రైతు నాయకులు ఉమాపతి, రసజ్ఞుల సమాఖ్య శ్రీపురం సీతారామయ్య, మురళీధర్, కందుకూరి సుదర్శనాచారి, నెల్లిపట్ల కేశవులు వీరభద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ సంఖ్యలో దళితులు దళిత సంఘాల ర్యాలీ

- ట్రాప్ చేయడానికి సహకరించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పిచ్చాటూరు : సత్యవేడులో లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంకు మద్దతుగా నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి దళిత నాయకులు, సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిమూలం అమాయకుడని కావాలని ఈ ట్రాప్ లో దింపి ఆయనకు రాజకీయ సమాధి కట్టాలని కావాలని దుష్టశక్తులు పండిన ఉచ్చులో ఆదిమూలం తగులుకోవడం జరిగిందని. వరలక్ష్మి రిలీజ్ చేసిన వీడియో కానీ హైదరాబాదులో ఆమె ఇచ్చిన ప్రెస్ మీట్ లో గాని అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వీటిని అన్నిటిని నీకు తెల్చే పనిలో ఇటు ప్రభుత్వం అటు పోలీసులు చూడాలని. ఆమెపై సుమోటో కేసు నమోదు చేసి చర్యలు కఠినంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం నియోజకవర్గంలో బలమైన నాయకుడని ఎప్పుడూ అభివృద్ధి కోరుకునే నాయకుడని ఆయన్ను రెండుసార్లు ఓడించాలన్న రెండుసార్లు గెలిచిన నాయకుడని వేరే ఏ దారి లేకుండా ఒక మహిళను అడ్డం పెట్టుకొని ప్రీ పెయిడ్ ప్లాన్ తో స్కెచ్ వేసి ఆదిమూలమును ఇరికించారని వీటన్నిటినీ ఛేదించుకొని ఆదిమూలం బయటికి వస్తారని దానికి పూర్తి మద్దతు తమ వైపు నుండి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు,దళిత నాయకుడు రజిని, కరివర్ధన్, ఏకాంబరం, ఆరుముగం, శరవనన్ అడ్వకేట్ పాండియన్, కన్నప్ప, తులుకమ్మ, రాజ్ కుమార్,రమేష్ దళిత సంఘాల నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సమాజ మార్గదర్శకులు గురువులు

పురస్కారాల ప్రధానోత్సవంలో వక్తలు పిలుపు

విశాలాంధ్ర-తిరుపతి: విద్యా జ్ఞానంతో పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ తద్వారా సమాజ శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తూ సమాజ మార్గదర్శకులుగా నిలిచిన గురువులను గౌరవించడం బాధ్యత అని పలువురు వక్తలు తెలిపారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతిని పురస్కరించుకొని మహతి కళాక్షేత్రంలో ఆదివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్వీయూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు, శ్వేత మాజీ డైరెక్టర్ భూమన్, మహిళా వర్సిటీ ఉపకులపతి ఉమ హాజరై ప్రసంగించారు. విజ్ఞాన వెలుగుతో పిల్లలను సన్మార్గంలో నడుపుతూ వారి ఉజ్వల భవితకు బాటలు వేసి గురువుల సేవలు మరవలేనివని కొనియాడారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే ఉత్తమ గురువులను గుర్తించి వారిని సత్కరిస్తున్న అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకులు అభినందనీయులన్నారు. గురుతర బాధ్యతలు, గురువు విశిష్టతను గురించి వారు వివరించారు. ఈ సందర్భంగా విద్యారంగంతో పాటు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. అలాగే పుష్పగౌడ్. పి.శ్రీరామమూర్తి, సీఆర్. శ్రీరాములు, బి.వెంకటరాజుకు నంది అవార్డులు, యోగేష్బాబు, విజ్ఞత, బత్తుల అర్చన, షేక్ లాదర్బాషా, లక్ష్మీనారాయణ, అమృతకుమార్, మధుసూధన్, టి.శ్రీదేవి, ప్రసాదాజులకు ఎక్సలెన్స్ అవార్డులతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ అధినేత సరోజమ్మ, నారాయణరెడ్డి, మధు, లోకేష్ రాజు, రాజగోపాల్, ఉపాధ్యాయులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

రెండు వేర్వేరు ఘటనల్లో 40 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర-తిరుపతి: కడప జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు సంఘటనల్లో 40 ఎర్రచందనం దుంగలు, ఒక కారు, ఒక మోటారు సైకిల్ లను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ లింగాధర్ లు శనివారం తెల్లవారుజామున కరకంబాడి అటవీ ప్రాంతంలోని తిరుపతి-కడప జాతీయ రహదారిలో ఆంజనేయపురం చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో వచ్చిన ఒక కారును తనిఖీ చేపట్టగా అందులోని ఇద్దరు వ్యక్తులు కారులో నుంచి దిగి పారిపోయారు. మరో ఇద్దరిని టాస్క్ ఫోర్స్ టీమ్ పట్టుకో గలిగింది. వారు ఇద్దరు తమిళనాడు లోని సేలం జిల్లాకు చెందిన వారు. వారిని అరెస్టు చేసి, కారులోని 12 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఆర్ఎస్ఐ పి.నరేష్ టీమ్ కడప జిల్లా వేంపల్లి వద్ద చక్రాయపేట వద్ద కూంబింగ్ చేస్తుండగా మాలాబీళ్లు వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలతో వస్తుండగా చుట్టుముట్టారు. అందరూ పారిపోగా ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతను కడప జిల్లా చక్రాయపేట మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆ ప్రాంతంలో పడి ఉన్న 28 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. ఈ రెండు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషను లో కేసులు నమోదు చేయగా సీఐ సురేష్ కుమార్, ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్లలో స్థానిక అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పక్కావ్యూహంతోనే ఎమ్మెల్యే ఆదిమూలంను ఇరికించారు

విశాలాంధ్ర-సత్యవేడు: పక్కవ్యూహంతోనే ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను లైంగిక వేధింపుల చక్ర బంధంలో ఇరికించారని పలు దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. లైంగిక వేధింపులు ఆరోపణ ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే ఆదిమూలంకు మద్దతుగా నియోజవర్గంలోనే పలు దళిత సంఘాల నాయకులు ఆదివారం సత్యవేడు పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ రాజకీయ సమాధి చేయాలన్న ఉద్దేశంతోనే ఎమ్మెల్యే ఆదిమూ లమును కొన్ని దుష్టశక్తులు కుట్రపన్నాయన్నారు. పైగా లైంగిక వేధింపుల ఘటనలో బాధితురాలుగా చెప్పుకుంటున్న వరలక్ష్మి విడుదల చేసిన వీడియోలు, మీడియా ప్రకటన పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఇందులో కుట్ర కోణం దాగి ఉందంటూ ఆరోపించారు. దీనిపై పూర్తి స్థాయిలో ప్రభుత్వం విచారణ జరపాలన్నారు. తద్వారా వరలక్ష్మి తెరచాటున వ్యవహారాలు బయట ప్రపంచానికి తెలుస్తుందన్నారు. లైంగిక వేధింపులు ఘటనలో ట్రాప్ చేయడానికి సహకరించిన వారిని గుర్తించి కఠిన మైన చర్యలు తీసుకోకపోతే ముందు ముందు అనేక విపత్కర పరిణామాలకు దారి తీస్తుందన్నారు. ఎమ్మెల్యే ఆదిమూలం నియోజకవర్గంలో బలమైన నాయకుడిగా ఎదుగుతూ అభివృద్ధిని కాంచించడం వల్లే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారన్నారు. అయితే పక్కవ్యూహంతోనే ఎమ్మెల్యేను ఇరికించినట్టు ఆరోపించారు.వీటన్నిటినీ ఛేదించుకొని త్వరలోనే ఆదిమూలం బయటికి వస్తారని దానికి పూర్తి మద్దతు దళిత సంఘాల నుంచి ఉంటుందన్నారు.అంతకు ముందు బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన వ్యక్తం చేశారు.

ఫిజియో థెరపీ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత చికిత్స

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: ఫిజియోథెరపీ డే సెప్టెంబర్ 8వ తేది సందర్భంగా డాక్టర్ గీత అడ్వాన్స్ ఫిజియో థెరపీ క్లినిక్ వారి ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా చికిత్స చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గీత మాట్లాడుతూ ఫిజియోథెరపీ విధానం వలన మెడిసిన్ లేకుండా, శస్త్ర చికిత్స లేకుండా కేవలం ఫిజియోథెరపీ వలన పూర్తి ఉపశమనం కలుగుతుందని తెలియ చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఆదివారం ఉచితంగా ఫిజియోథెరపీ చికిత్స చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు డాక్టర్ గీత అడ్వాన్స్ ఫిజియో థెరపీ క్లినిక్, నియర్ పద్మావతి హాస్పిటల్, కార్వేటి నగరం రోడ్డు, పుత్తూరు ఫోన్ 8639222291, 8179178175 లను సంప్రదించాల్సాలన్నారు.

గుడి పేరుతో ప్రభుత్వ భూమి చదును

ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్న స్థానికులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం పంచాయతీ కాలూరు గ్రామం వద్ద సర్వే నంబర్ 69లో 2.6ఎకరాల ప్రభుత్వ స్థలం (గుడి కుంట) ఉంది.ఈ స్థలం తిరుపతి - చంద్రగిరి జాతీయ రహదారికి పక్కనే ఉంది.ఇళ్లకు ఆనుకునే ఈ స్థలం ఉండడంతో స్థానికంగా ఉన్న కొందరు ఈ స్థలాన్ని ఎలాగైనా సొంతం చేసుకోవాలన ుకున్నారు.జేసీబీతో పిచ్చిమొక్కలను,చెట్లను తొలగించి,స్థలాన్ని చదును చేస్తున్నారు.ఈ స్థలంలో మేము రేణుక ఎల్లమ్మతల్లికి దేవుడికి పెట్టేవాళ్లమని అందుకే గుడి కోసం స్థలంలో చదును చేస్తున్నామని సదరు భూమిని చదును చేస్తున్న వ్యక్తులు చెబుతున్నారు.కొందరు ఆ స్థలాన్ని దేవుడి పేరు చెప్పి స్వాధీనంలో ఉంచుకోవాలని చూస్తున్నారని స్థానికులు చెప్పారు.ఇప్పటికే కొంత స్థలం అన్యాక్రాంతం అయ్యిందని, రెవెన్యూ అధికారులు స్పందించి ఆ స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.దీనిపై రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ కమిటీ గుడికి ఆ స్థలాన్ని కేటాయించాలని కోర్టులో రిట్ పిటిషన్ వేయగా కుంట స్థలాన్ని కేటాయించడం కుదరదని ఉత్తర్వులు జారీచేసిందని స్థానికులు తెలిపారు.

ఈస్ట్ ఎస్ఐగా నాగేంద్రబాబు

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నాగేంద్రబాబు బాధితులు స్వీకరించారు. ఈయన తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా, పనిచేస్తూ ఈస్ట్ పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు.గతంలో కూడా ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్సై, కూడా పని చేశారు.: ఈ సందర్భంగా ఎస్ఐ .నాగేంద్రబాబు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తాను శక్తివంతం లేకుండా కృషి

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర- ఏర్పేడు : రాజుల పాలెం రామకృష్ణ ఆశ్రమం వ్యవస్థాపకులు ఈ గోపి మాస్టారు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ముచ్చివోలు జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు డి నరసింహయ్య, మరియు వేడం ఇన్చార్జ్ హెడ్మాస్టర్ చలం లనుఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రామకృష్ణ ఆశ్రమం వ్యవస్థాపకులు గోపి మాస్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత గురువుకు పిల్లలను తీర్చిదిద్దడంలో ప్రధాన బాధ్యతుందని అన్నారు. సమ సమాజాన్ని నిర్మించుటకు, దేశానికి భావి పౌరులను అందించడానికి ఈ సృష్టిలో గురువు ప్రధానం పాత్ర పోషిస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుల పాలెం, పంగూరు, మల్లంపల్లి, అముదూరు, వాగువేడు, పల్లం తదితర గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

సెప్టెంబరు 10న అమ్మవారి ఆలయంలో

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుచానూరు: శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక పవిత్రోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబరు 10న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించ నున్నారు.ఉదయం 7 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టనున్నారు. ఈ కారణంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవను రద్దు చేశారు.శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 16 నుండి 18వ తేదీ వరకు పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగనున్నాయి. సెప్టెంబరు 15న సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. సెప్టెంబరు 16న పవిత్ర ప్రతిష్ఠ, సెప్టెంబరు 17న పవిత్ర సమర్పణ, సెప్టెంబరు 18న మహాపూర్ణాహుతి నిర్వహిస్తారు.

వినాయక ఉత్సవంలో పాల్గొన్న

నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: వినాయకుని కృప కటాక్షాలతో ప్రజలందరు సంతోషంగా ఉండాలని నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను తెలిపారు. వినాయక చవితి పురస్కరించుకొని, పుత్తూరు కాపు వీధిలో గేటు పుత్తూరు క్యాబిన్ సెంటర్ నందు వినాయకుని విగ్రహాల వద్దకు కమిటీ వారు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ను ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, మనం పూజించే దేవుళ్లలో మొట్టమొదటగా పూజించేది వినాయక స్వామినేనని, భారతదేశము మొత్తంలో అతి భారీగా చేసేటువంటి సంబరం వినాయక చవితి అని, ఆ వినాయకుని కృపాకటాక్షాలతో సమస్త జనులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ బిసిఆర్ యుగంధర్, మురళి, టిడిపి రాష్ట్ర వాణిజ్య ప్రధాన కార్యదర్శి, డి ఎస్ గణేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జపాన్ దేశంలో ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర- చిత్తూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ , నావిస్ హెచ్.ఆర్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం, జిఎన్ఎమ్, బిఎస్సి నర్సింగ్ ,చదివిన వారికి జపానీస్ భాష ఎన్5, ఎన్, ఎన్3 స్థాయిలలో నేర్పించి, వారికి జపాన్ దేశంలో నర్సులుగా ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యం.గుణశేఖర్ రెడ్డి తెలిపారు.అభ్యర్థులు జపాన్ దేశంలో పనిచేయడానికి ఆసక్తి గల 32 సంవత్సరాలు లోపు వయసు ఉన్న అభ్యర్థుల అర్హులని, శిక్షణ కాలం 6 నెలలు అని, శిక్షణ నావిస్ హెచ్ఆర్ బెంగళూరులో జరుగుతుందని, శిక్షణ ఫీజు 3,50,000 అని, పాక్షిక శిక్షణ రుసుం 50వేలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 25,000 రూపాయిలు చెల్లిస్తుందని మిగిలిన 25,000 రూపాయిలు అభ్యర్థి చెల్లించాలని మిగిలిన 3,00,000 రూపాయిలు మూడు విడతలుగా అభ్యర్థి చెల్లించాల్సిందిగా తెలియజేసారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జపాన్ దేశం నందు ఉద్యోగ అవకాశం కల్పించటానికి కావాల్సిన సదుపాయాలు ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నావిస్ హెచ్ఆర్ పర్యవేక్షిస్తుందని, ఉద్యోగం పొందిన అభ్యర్థి జీతం 1,10,000 నుండి 1.40,000 వరకు ఉంటుంది అని తెలియజేసారు. ఆసక్తి కలిగిన వారు వివరాలు కొరకు 9381109098 , 99888 53335 నెంబర్ లను సంప్రదించాలని తెలిపారు.

గూడూరు సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ నూతన సబ్ కలెక్టర్ గా రాఘవేంద్ర మీనా బాధ్యతలు స్వీకరించారు. ఆర్డీవో కిరణ్ కుమార్ సబ్ కలెక్టర్ కు బాధ్యతలు అప్పగించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ట్రైనింగ్ కలెక్టర్ గా పని చేశానన్నారు.. మొదటి పోస్టింగ్ గా గూడూరుకు రావడం జరిగిందని తెలిపారు. డివిజన్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అందరూ సహకరించాలని కోరారు. అనంతరం తాసిల్దార్లతో సమావేశం అయ్యారు .

యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతున్నాం: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతున్నామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. విజయవాడను వరద ముంచెత్తిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అక్కడ సహాయక చర్యలు చేపట్టేందుకు బుధవారం రాత్రి కమిషనర్ ఆధ్వర్యంలో 80 మంది పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్, హెల్త్ అధికారులు విజయవాడకు వెళ్లారు. విజయవాడ 15 డివిజన్ లోని రామలింగేశ్వర్ కట్ట, రంజిత్ భార్గవ్ రోడ్, గాంధీ కాలనీ, ఈనాడు కాలనీ, శివశంకర్ రోడ్ తదితర ప్రాంతాల్లో గురువారం తెల్లవారుజామునుండే సహాయక చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయం నుండి కాలువల్లో పేరుకుపోయిన బురద, చెత్త తొలగింపు, ఎక్కడికక్కడ ఆగిపోయిన వర్షపు నీటిని తొలగిస్తున్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి, ఫాగింగ్ చేయిస్తున్నారు. శని, ఆదివారాల్లో జోరువర్షం కురుస్తున్నా సిబ్బంది పనులు చేశారు. అన్ని పనులు పర్యవేక్షిస్తున్న కమిషనర్ మౌర్య ఇంటింటికి వెళ్లి బాధితులకు కావాల్సిన సౌకర్యాలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. ఇంటివద్దకే వచ్చి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం పట్ల కమిషనర్ కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. వరదలతో బురదలో జీవిస్తున్న తమకు విముక్తి కల్పిస్తున్నారని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిషన్ మౌర్య నేతృత్వంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ సహాయం చర్యల్లో మున్సిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకటరామిరెడ్డి, ఆరోగ్యాశాఖధికారి డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. లు సంజయ్ కుమార్, మహేష్, రాజు, నరేంద్ర, రవీంద్ర రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

పంచాయతిలలో ఘనంగా చవితి వేడుకలు

విశాలాంధ్ర - బి ఎన్ కండ్రిగ : మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతిలలో ఆధ్వర్యంలో గ్రామాల ప్రజలు శనివారం ఘనంగా ఉన్నాయి చవితి వేడుకలను జరుపుకున్నారు, ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలలో ఎక్కువ శాతం విద్యార్థుల చేత మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా ఎస్.వి.ఆర్ పాఠశాల కరస్పాండెంట్ సురేష్ నాయుడు విద్యార్థులకు అందించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను సొంతంగా తయారుచేసి అందించారు, వాడ వాడలా గణపతి పూజలు నిర్వహించిన అనంతరం ఆదివారం వినాయక నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఉత్సవ కమిటీ ప్రసాదం లడ్డును వేలంపాట ఏర్పాటు చేశారు, గ్రామానికి చెందిన సముద్రాల భరణి సాయి 20,000 రూ వేలం పాట ద్వారా దేవుని యొక్క ప్రసాదం లడ్డూను సొంతం చేసుకున్నారు.గత రెండు రోజులుగా పూజలు అందుకున్న గణనాథులు ఆదివారం నిమజ్జనానికి బయలుదేరారు. ప్రత్యేక మండపాలు, పూజలు జరుగగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మండలంలో అధికారుల ఆంక్షల నడుమ మండపాలు ఏర్పాటు చేసుకుని విగ్రహాలకు రెండు రోజులుగా పూజలు అందుకున్న వినాయకుడు మండపాల నుంచి ప్రత్యేక వాహనాల్లో విద్యుత్ అలంకరణలతో, ఊరేగించారు ప్రతి యేటా గ్రామ పంచాయతిలలో వినాయక ఉత్సవ కమిటీ వారు వినాయక విగ్రహాన్ని నెలకొల్పి ఘనంగా పూజలు నిర్వహించి గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగించారు యువకులు 'ఉట్టి ' పసుపు నీళ్లతో రంగులు చల్లుకుంటూ, నిమజ్జనం చేశారు గ్రామములోని ప్రతి వీధిలో కూడా వినాయక విగ్రహాలు నెలకొల్పి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.. గ్రామ ప్రజలందరూ భక్తి శ్రద్ధల తో ఇంటిల్లిపాదిగా పిల్లా పాపలతో ఐక్యతతో నిమజ్జన కార్యక్రమం లో పాల్గొనడం విశేషం. ముఖ్యంగా గిరిజన కాలనీలలో అధిక సంఖ్యలో గిరిజన యువకులు ఘనంగా బలంగా వినాయక వేడుకలు నిర్వహించారు